క్లుప్తంగా

ఉత్తమ సోపానాలు గ్రంథావిష్కరణ


సుబ్బారావుకు నగదు అందజేస్తున్న కామేశ్వర శర్మ, సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం: సీనియర్ సిటిజన్స్ సంఘ కార్యదర్శి కె.వి.సుబ్బారావు రచించిన ఉత్తమ జీవితానికి, ఉత్తమ సోపానాలు అనుగ్రంథాన్ని ఆదిభట్ల కామేశ్వరశర్మ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు సోమవారం ఆవిష్కరించారు. గ్రంథ ముద్రణ కోసం సుబ్బారావుకు రూ.50 వేలు విరాళంగా కామేశ్వర శర్మ అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ జీకేఆర్ కుమార్‌బాబు, సినీ నిర్మాత కర్రి రామ్‌గోపాల్, గొలుసు శ్రీనివాసు, పెట్లా శ్రీనివాస్, భగవాన్ రాజ్ పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు అప్రమత్తం


ఈఈ రామకృష్ణ

నర్సీపట్నం: తుఫాన్ ప్రభావం వల్ల భారీ వర్షం, గాలులు వీచే అవకాశం ఉన్నందున విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణ సూచించారు. గృహోపకరణాలను స్విచ్ ఆఫ్ మోడ్‌లో ఉంచుకోవాలన్నారు. ఇంటి పరసరాల్లో చెట్లు, కరెంటు పోల్స్ పడిపోయిన, వాలిపోయిన, కరెంటు తీగలు తెగిపడిన వెంటనే కరెంటు ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 1912 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. తడి చేతులతో స్విచ్ బోర్డులను తాకొద్దన్నారు. రైతులు మోటార్లకు సంబంధించిన స్టార్టర్స్, మోటార్లు వర్షపు నీటిలో మునగకుండా చూసుకోవాలన్నారు. పంపుషెట్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

గ్యాస్ సిలిండర్లు నిల్వ చేయడంపై ఫిర్యాదు

రావికమతం: స్థానిక గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచడంపై రావికమతం గ్రామానికి చెందిన అప్పికొండ శ్యామ్ సుందర్ కలెక్టరేట్ స్పందనలో సోమవారం ఫిర్యాదు చేశాడు. సాయి చరిష్మాగ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు గ్రామం మధ్యలో షెడ్డు ఏర్పాటు చేసి గ్యాస్ లోడ్‌తో వాహనాలను ఉంచుతున్నారని, పొరపాటున ప్రమాదం సంభవిస్తే ఊరంతా బుగ్గిపాలవుతుందని గ్రామస్తులు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోలేదంటూ వాపోయారు. వారి పెంపుడు కుక్కలు అరుస్తూ నిద్రాభంగం చేస్తున్నాయని దీనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరాడు.

ఘనంగా రుక్మిణీ కల్యాణం


రుక్మిణీ కల్యాణాన్ని నిర్వహిస్తున్న యాదవ సంఘం సభ్యులు

కె.కోటపాడు: అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కింతాడ శివారు గొల్లలపాలెంలో రుక్మిణీ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు పల్లా కన్నమ్మ, రాజేశ్వరరావు దంపతులు ఈ కార్యక్రమం జరిపించారు. కల్యాణాన్ని తిలకించేందుకు శతాబ్ది ఉత్సవాల అధ్యక్షుడు, అఖిత భారత యాదవ మహాసభ ఉపాధ్యక్షుడు సాంప్రకాష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు భరణికాన బాబూరావు, పినబోయిన అప్పారావు యాదవ్, నమ్మి అప్పలరాజు, గజ్జి గంగాధర్, యలమంచిలి ధర్మారావు పాల్గొన్నారు.

మార్మోగిన శివాలయాలు


భక్తులతో కిటకిటలాడిన తిమిరాం ఉమామహేశ్వరి ఆలయం

దేవరాపల్లి/కె.కోటపాడు/మాడుగుల/రావికమతం/మాడుగుల రూరల్: కార్తీక మాసం మూడో సోమవారం పురస్కరించుకొని శివాలయాలన్నీ శివ నామస్మరణంతో మారుమోగాయి. నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో తెల్లవారు నుంచి భక్తులు పోటెత్తడంతో ఆలయాలన్నీ కిక్కిరిసాయి. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

ఇది కదా అభివృద్ధి

అంగన్‌వాడీ.. అద్వితీయం

- చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం
- ఆటపాటలతో బోధన
- నిత్యం ఆరోగ్య పర్యవేక్షణ


భోజనం చేసే ముందు చిన్నారులతో ప్రార్థన చేయిస్తున్న కార్యకర్త

చిన్నారుల ఆలనాపాలనలో అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మ ప్రేమను పంచుతున్నాయి. విద్యాబుద్ధులతోపాటు మంచి నడవడికను నేర్పిస్తున్నాయి. ఇక్కడి నుంచే ఆటపాటలతో ఆకర్షితులను చేస్తూ పాఠశాల బోధన వైపు నడిపిస్తున్నాయి. నాణ్యమైన పౌష్టికాహారాన్ని రుచి చూపిస్తూనే ఆసక్తికరమైన కథలు చెబుతున్నాయి. గర్భిణులు, బాలింతలను నిత్యం ఆరోగ్య పర్యవేక్షణ చేస్తున్నాయి. వెరసి ఎంతోమంది పేద లబ్ధిదారులను అక్కున చేర్చుకుని ఆదరిస్తున్నాయి.


బొమ్మలతో ఆట పాటలు నేర్పుతున్న కార్యకర్త



నాతవరం: సొంత భవనాలకు పి.జగ్గంపేటలో రూ.20 లక్షలు, నాతవరంలో రూ.13 లక్షలు, పి.కె.గూడెంలో రూ.13 లక్షలు మంజూరయ్యాయి. పి.కె.గూడెంలో భవనం వినియోగంలోకి వచ్చింది. వీటితోపాటు 59 అంగన్‌వాడీ కేంద్రాలకు మరమ్మతులకు రూ.57.97 లక్షలు మంజూరు చేసింది.

నాతవరం మండలం

- మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు : 86
- మెయిన్ కేంద్రాలు : 69
- మినీ కేంద్రాలు : 17
- సొంత భవనాలు : 49
- అద్దె భవనాలు : 21
- ప్రభుత్వ వసతుల్లో ఉన్నవి : 17

అంగన్‌వాడీ మెనూ

సోమ, గురువారాల్లో వేడి అన్నం, వెజిటబుల్ కర్రీ, సాంబారు, కోడిగుడ్డు, 100 మి.లీ. పాలు, మంగళ, శుక్రవారాల్లో పౌష్టికాహారంతో పాటు తోటకూర పప్పు, కోడిగుడ్డు, 100 మి.లీ. పాలు, బుధ, శనివారాల్లో వెజిటబుల్ రైస్, పులిహోర, గోంగూర కూర, కోడిగుడ్డు, 100 మి.లీ., వారంలో కనీసం రెండు రోజులు మునగాకు తప్పనిసరి.


గర్భిణులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ ,


చిన్నారులకు టీకాలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

బాలింతలు, గర్భిణులకు అందించే సరకులు

సరకులు	సంపూర్ణ పోషణ	సంపూర్ణ పోషణ ప్లస్
రాగిపిండి	2 కిలోలు	1 కిలో
అటుకులు	1 కిలో	2 కిలోలు
		(మల్టీగ్రెయిన్ ఆటా)
బెల్లం	పావు కిలో	అర కిలో
వేరుశనగ చిక్కీ	పావు కిలో	అర కిలో
ఎండు ఖర్జూరం	పావు కిలో	అర కిలో
ఫోర్టిఫైడ్ బియ్యం	3 కిలోలు	3 కిలోలు
పప్పు	1 కిలో	1 కిలో
వంట నూనె	అర లీటర్	అర లీటర్
కోడి గుడ్లు	25	25
పాలు	5 లీటర్లు	5 లీటర్లు

నాణ్యమైన పౌష్టికాహారం ఇస్తున్నారు



నాకు అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి నెలా నాణ్యమైన పౌష్టికాహారం ఇస్తున్నారు. కేంద్రానికి వైద్యాధికారులు వచ్చి ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యపరమైన సూచనలు'సలహాలు అందిస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది

– రుత్తల పార్వతి, గర్భిణి, గొలుగొండపేట, నాతవరం మండలం

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ



గత ప్రభుత్వంలో మాకు నెలకు రూ.10,500 జీతం ఇచ్చేవారు. ప్రస్తుతం రూ.11,500 ఇస్తున్నారు. గతంలో కోటవురట్ల ప్రాజెక్టు పరిధిలో మా మండలం ఉండేది. మీటింగ్‌కు వెళ్లాలంటే చాలా దూరంగా ఉండేది. ప్రస్తుతం కొత్త ప్రాజెక్టు కార్యాలయం గొలుగొండలో ఏర్పాటు చేయడంతో రాకపోకలకు అనుకూలంగా ఉంటోంది. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం.

– తమరాన సత్యవతి, అంగన్‌వాడీ కార్యకర్త, పెదగొలుగొండపేట

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలు


వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

నర్సీపట్నం: అబిద్‌సెంటర్‌లో వేంచేసిన కామాక్షి ఏకాంబేశ్వరస్వామి పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామి వారి ఆరాధనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి కలశస్థాపన నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 7వ తేదీన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ అమ్మవారి కళ్యాణం జరుపుటకు నిశ్చయించారు. స్వామి వారి ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్తలు పెదపాటి అప్పయ్యశాస్త్రి, పెదపాటి గోవిందరావు, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు జవ్వాది నాగేశ్వరరావు, అధ్యక్షుడు కొమ్మోజు లింగాచారి, ఉపాధ్యక్షుడు గానుగుల సత్యనారాయణ, సెక్రటరీ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ వానపల్లి వాసు, కోశాధికారి పెదపూడి నారాయణమూర్తి, విశ్వబ్రాహ్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహం నిలుపుదల


బాలిక కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీడీపీవో మేరీ సువార్త

నర్సీపట్నం: స్థానిక మున్సిపాలిటీ రామారావుపేటలో 8వ తరగతి చదువుతున్న అమ్మాయికి వివాహం చేసేందుకు సిద్ధపడగా, సీడీపీవో మేరీ సువార్త, సిబ్బందితో వెళ్లి బాధిత కుటుంబానికి కౌన్సెలింగ్ ఇచ్చి నిలుపుదల చేశారు. బాలికకు వివాహం చేస్తున్నారన్న సమాచారం తెలియడంతో పోలీసుల సహకారంతో అక్కడకు వెళ్లి ఆమె తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. 13 ఏళ్ల అమ్మాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. దానివల్ల తలెత్తే అనర్థాలను వివరించారు. ఒక వేళ వివాహం చేస్తే, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శిక్షార్హులవుతారని సీడీపీవో హెచ్చరించారు. వారితో పూచీకత్తులు రాయించుకుని బాల్య వివాహాన్ని నిలుపుదల చేశారు.

ఆర్డీవో స్పందనకు 16 అర్జీలు


వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో కార్యాలయ ఏవో సూర్యనారాయణ

నర్సీపట్నం: ఆర్డీవో కార్యాయలంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం(స్పందన)లో 16 అర్జీలు వచ్చాయని ఏవో సూర్యనారాయణ తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించేందుకు ఆర్డీవో జయరాం క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లారు. దాంతో వివిధ మండలాల నుంచి అర్జీలను కార్యాలయ ఏవో స్వీకరించారు. నర్సీపట్నం మండలం ఓఎల్.పురం గ్రామానికి చెందిన మంజేటి సత్యానందం తన స్థలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని దరఖాస్తు చేసుకున్నాడు. నర్సీపట్నం మండలం గబ్బాడ గ్రామానికి చెందిన పెదపూడి కుమారి ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకుంది. మాకవరపాలెం మండలం మల్లవరం గ్రామానికి చెందిన సంబంగి శ్రీరాములు వెబ్‌ల్యాండ్‌లో పేరు మార్పు చేయాలని దరఖాస్తు చేసుకుంది. భూసమస్యలు, వివిధ రకాల సమస్యలు స్పందనలో వచ్చాయి. ఈ సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్తానని ఏవో అర్జీదారులకు హామీ ఇచ్చారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: మాకవరపాలెం మండలానికి చెందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పంపిణీ చేశారు. అనారోగ్యం బారిన పడిన కొండలఅగ్రహారం అంజూరి భాగ్యలక్ష్మికి రూ.1.40 లక్షలు, బిక్కవోలు ప్రసాద్‌కు రూ.35 వేలు, లచ్చన్నపాలెంకు చెందిన సామిరెడ్డి నాగవెంకట రమణకు రూ.72 వేలు, ముగ్గురికి వైద్య ఖర్చుల నిమిత్తం మొత్తం రూ.2.47 లక్షల చొప్పున అందజేశారు. వైద్యానికి చేయూతనందించిన ఎమ్మెల్యేకు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ మండలాధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, నాయకులు పెట్ల భద్రాచలం, బొడ్డు గోవిందరావు, హరిబాబు పాల్గొన్నారు.

బాలరాజు కుటుంబానికి అండగా ఉంటాం


బాలరాజు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చీడికాడ: వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త గాలి బాలరాజు కుటుంబానికి అండగా నిలుస్తామని వైఎస్సార్‌సీపీ మండలాధ్యుడు గొల్లవిల్లి రాజుబాబు తెలిపారు. కోనాం శివారు గుడివాడకు చెందిన పార్టీ సీనియర్ కార్యకర్త బాలరాజు(60) ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సూచన మేరకు రాజుబాబు, ఎంపీపీ కురచా నారాయణమూర్తి వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వీరితోపాటు నారాయణమూర్తి, కోనాం సర్పంచ్ భర్త సలుగు అప్పలనాయుడు, మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య సోమవారం ఉదయం అంత్యక్రియల నిమిత్తం డిప్యూటీ సీఎం ఇచ్చిన రూ.5 వేలను మృతుడి భార్యకు అందించారు. పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సలుగు భీమునాయుడు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మద్దతుగా నిలవండి

- శృంగవరం సచివాలయంలో రూ.26 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం
- ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్


ఆర్బీకే భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్


మేడిచర్ల కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ జగన్‌మోహన్


మాకవరపాలెంలో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న అధికారులు, నేతలు

నాతవరం: రాజకీయాలకు అతీతంగా ఎన్నికల హామీలను నెరవేర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరలా గెలిపించే బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. శృంగవరం పంచాయతీలో రూ.25 లక్షలతో సచివాలయం, రూ.23.98 లక్షలతో రైతు భరోసా కేంద్రం , రూ.20.80 లక్షలతో హెల్త్‌క్లినిక్ నూతన భవనాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర చేసి ప్రజలు కష్టాసుఖాలను తెలుసుకుని అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఏకైక సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. నియోజకవర్గంలో రూ.2 వేల కోట్లతో సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులు చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేయలేని పనులు సైతం చేసి చూపించామన్నారు.

వర్షంలోనూ ప్రచారం..

సర్పంచ్ ఉలబాల శ్రీను యర్రయ్యమ్మ, ఎంపీటీసీ కాళ్ల రమణ పార్వతిలతో కలిసి ఎమ్మెల్యే గణేష్ వర్షాన్ని సైతం ఖాతరు చేయకుండా గొడుగుల సాయంతో ఇంటింటికీ తిరిగారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో 25 కోట్లు 36 లక్షల 13 వేల, 114 రూపాయలతో చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులు బోర్డును ప్రారంభించారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, వైస్ ఎంపీపీ పైల సునీల్, పార్టీ మండల అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, ఎంపీడీవో హనుమంతరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు శిరుసుపల్లి నర్సింగరావు, పైల పోతురాజు, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొర్లె వరహాలబాబు, ఎంపీటీసీలు ఇపసప్పల పుష్ప, పోలుపర్తి వెంకటరమణ, తమరాన లోవకృష్ణ, తమరాన సత్యనారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బవరపు వెంకునాయుడు, కమిటీ సభ్యులు ఉలబాల శ్రీను, బీసీ సెల్ మండలాధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ, నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, నాయకులు మంకు సాంబమూర్తి పాల్గొన్నారు.

కె.కోటపాడు: ప్రతీ కుటుంబానికి మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగనే ఏపీకి కావాల్సిన అవసరం ఎంతో ఉందని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. సోమవారం మేడిచర్లలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా సచివాలయం వద్ద సంక్షేమ, అభివృద్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా ప్రజలకు మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. రైవాడ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ బొడ్డు తాతయ్యబాబు, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదిరెడ్డి వెంకటరావు, జేసీఎస్ మండల కన్వీనర్ ఏటుకూరి రాజేష్, ఎంపీడీవో ప్రసాద్, సూరెడ్డిపాలెం, ఎ.భీమవరం సర్పంచ్‌లు రొంగలి రాము, తర్రా సన్యాసమ్మ పాల్గొన్నారు.

మాకవరపాలెం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని చూసి ఓటేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్ కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సోమవారం మాకవరపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలో నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి, వీటికి సంబంధించి ఫ్లెక్సీని ఆవిష్కరించారు. సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి పాశపు నాగేశ్వరరావు, పార్టీ నేత చింతకాయల శ్రీనివాస్, పంచాయతీ ఈవో సుదర్శనరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావంతో ముసురు


పొలంలో నీరు నిల్వ ఉండకుండా కాలిబాట

నర్సీపట్నం/మాడుగుల/మాడుగుల రూరల్/రావికమతం/బుచ్చెయ్యపేట/కె.కోటపాడు/గొలుగొండ: బంగాళాఖాతంతో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో సోమవారం తెల్లవారు జాము నుంచి ముసురు కమ్ముకుంది. ఉదయం నుంచి వర్షం పడుతూనే ఉంది. ఎడతెరుపులేకుండా కురుస్తున్న వర్షంతో జనజీవనం స్తంభించింది. వీస్తున్న చల్లని గాలులకు ప్రజలకు ఇళ్లకు పరిమితమయ్యారు. వివిధ పనుల మీద బయటకు వెళ్లాల్సిన వారు ఇబ్బంది పడ్డారు. వరి పంట కోత దశకు రావడంతో కురుస్తున్న వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో వరి పంట కోసిన కొంత మంది కుప్పలు వేసుకున్నారు. మరి కొంత పంట పొలంలో పనలుగా ఉంది. కోసేందుకు సిద్ధంగా ఉన్న వరి అక్కడక్కడా వీస్తున్న గాలులకు నేలకు ఒరిగింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి వరి పంటకు ఎలాంటి నష్టం లేదని, తీవ్ర రూపం దాల్చితే పంటకు నష్టం కలుగుతుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. వరి పొలంలో వర్షం నీరు నిల్వ లేకుండా కాలి బాటలు చేసుకోవాలని సూచిస్తున్నారు.

సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి


తహసీల్దార్ లక్ష్మి

దేవరాపల్లి: మిచాంగ్ తుఫాన్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎం. లక్ష్మి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడారు. భారీ వర్షం, ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దని సూచించారు. తుఫాన్ ధాటికి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలో భాగంగా తాగునీరు తదితర ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రయాణాలను సైతం వాయిదా వేసుకోవాలని, గెడ్డలు, వాగుల్లోకి వెళ్లవద్దన్నారు. లోతట్టు ప్రాంత ప్రజల సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, శారదానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరి కోతలను కోయవద్దని రైతులకు సూచనలు చేశారు. తుఫాన్ తీరం దాటే వరకు గ్రామాల్లో వీఆర్‌వోలు, తహసీల్దార్ కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటామని, ఎటువంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

బాల కార్మికులతో పని చేయిస్తే కేసు


అవగాహన కల్పిస్తున్న అధికారులు

మాడుగుల: 14 ఏళ్లలోపు బాల కార్మికులతో పని చేయిస్తే యజమానులపై చట్టపరమైన కేసులు పెడతామని సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ హెచ్చరించారు. సోమవారం మాడుగులలో పలు వ్యాపార దుకాణాల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చిన్నారులతో పని చేయిస్తే అటువంటి సంస్థలు, దుకాణాదారుల యజమానులకు రూ.20 వేల జరిమానా, శిక్ష విధిస్తామన్నారు. వారికి బాలకార్మిక చట్టంపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.ఈశ్వరమ్మ, సీడ్స్ ఆర్గనైజేషన్ మండల కోఆర్డినేటర్ పి.పెద్దింటమ్మ, చీడికాడ కోఆర్డినేటర్ గణేష్, కార్యకర్తలు జి.సరోజిని, ఎస్. కొండాజీ, వి.ధనలక్ష్మి, జి.దేవి, బి.ఉమ, కె. జగదీశ్వరి పాల్గొన్నారు.